మరింత మెరుగ్గా 'పరిష్కారం'

ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

వివిధ సమస్యలపై ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు అందించే అర్జీలకు మరింత మెరుగ్గా పరిష్కారం చూపించాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంపై ఆయా శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ ఓ.ఆనంద్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశం నుంచే మంత్రి పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం ఎలా ఉందన్న విషయం తెలుసుకునేందుకు అర్జీదారులతో ఫోన్‌లో మాట్లాడారు. అర్జీకి సరైన పరిష్కారం చూపారా, మీరు సంతృప్తిగా ఉన్నారా అంటూ ఆరా తీశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ అర్జీలకు నాణ్యతగా పరిష్కారం చూపితేనే ప్రభుత్వం, అధికారులపై ప్రజలకు నమ్మకం కలుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో అర్జీదారులకు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వంపై నమ్మకం పోకుండా అర్జీల పరిష్కారం నాణ్యతగా చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఒ ఎ.మలోల, ఆర్డీవో కేశవ నాయుడు, కెఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, డీఎస్పీ మహబూబ్ బాషాతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సాగునీటి గేట్ల నిర్వహణ అధ్వానం



◆ మరమ్మతులకు నోచని సాగునీటి గేట్లు
◆ నిధుల్లేక నిర్వహణ ఇక్కట్లు
◆ క్రస్ట్‌గేట్లకు గ్రీస్ పూయలేని దుస్థితి

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

కొన్నేళ్లుగా మరమ్మతులు మరచిపోవడంతో సాగునీటి నిర్వహణకు ఇక్కట్లు తప్పడం లేదు. ప్రధాన ప్రాజెక్టుల వద్దనున్న క్రస్ట్‌గేట్లు, పంటకాలువలకు ఇచ్చే డిస్ట్రిబ్యూటరీ గేట్లు మొరాయిస్తున్నాయి. ఎప్పుడు ఏదీ పనిచేయకుండా ఆగిపోతుందో తెలియక జలవనరుల శాఖ ఇంజినీర్లు తలలుపట్టుకుంటున్నారు. మొరాయిస్తున్న గేట్లకు అయ్యే ఖర్చులు కూడా నిధులు ఉండటం లేదు. దీంతో నిర్వహణకు రోజురోజుకూ తీసికట్టుగా మారుతోంది. ఈ సీజన్‌లోనే పిఎబిఆర్, ఎంపిఆర్, సుబ్బరాయసాగర్ మూడు ప్రాజెక్టుల వద్ద గేట్లు మొరాయించాయి. వీటిని సరిచేయడానికి హెచ్ఎల్‌సి అధికారులు నానా అవస్థలు పడే పరిస్థితి నెలకొంది.

మూడేళ్లుగా మరమ్మతులకు ఒక్క రూపాయీ లేదు

గడిచిన పదేళ్లలో చూసినప్పుడు హెచ్ఎల్‌సి సర్కిల్ పరిధిలో మరమ్మతులకు బడ్జెట్‌లో కేటాయించిన నిధులు రూ.1.31 కోట్లు. ఇందులో విడుదల చేసింది. రూ.1.23 కోట్లు ఇకపోతే మూడేళ్లుగా ఒక్క రూపాయి నిధులు కూడా హెచ్ఎల్‌సి సర్కిల్ పరిధిలో నిధులు ఖర్చు పెట్టలేదు. క్రస్ట్‌గేట్ల గ్రీస్ పూయడానికి కూడా పైసల్లేని పరిస్థితి నెలకొంది. ఇక వీటి నిర్వహణ చూసేందుకు ఉండాల్సిన క్షేత్రస్థాయి సిబ్బంది గురించి వేరే చెప్పాల్సిన పనిలేదు. నిర్వహణలో కీలకంగా వ్యవహరించే లస్కర్లు లేరు. ఇక గేట్ల వద్ద ఆపరేట్ చేయడానికి ఎలక్ట్రీషియన్ ఉండాలి. ఆ ఎలక్ట్రీషియన్లు లేరు. ఏదైనా పొరపాటు జరిగితే బయట వ్యక్తులపైనే ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది.

ఈ ఏడాది మూడు ప్రధాన ప్రాజెక్టుల వద్ద అదే పరిస్థితి

అనంతపురం జిల్లా పరిధిలో హెచ్ఎల్‌సి సర్కిల్ పరిధిలో పిఎబిఆర్, ఎంపిఆర్, సుబ్బరాయసాగర్, చాగళ్లు రిజర్వాయర్లు ఉన్నాయి. పిఎబిఆర్ వద్ద కుడికాలువకు నీరు విడుదల చేయడానికి హెచ్ఎల్‌సి అధికారులు ప్రయత్నిస్తే గేటుపైకి లేవలేదు. దీంతో నాలుగైదు రోజులుగా ఇంజినీర్లు అవస్థలు పడ్డారు. వివిధ ప్రాంతాల నుంచి నిపుణులను పిలిపించి సరిచేసే ప్రయత్నం చేశారు. చివరకు సంగం ప్రాజెక్టు నిపుణులు వచ్చాక ఆ కాలువ గేటు సోమవారం సాయంత్రానికి తెరుచుకోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇక పిఎబిఆర్‌లోనే విద్యుత్ ఉత్పత్తికి వదిలే గేట్లు మూతపడటం లేదు. దాని మూతవేయడానికి కూడా అధికారులు ప్రయత్నిస్తున్నారు. మిడ్‌పెన్నార్ గేటు ఎత్తే సమయంలో పడిపోయి కొద్దిరోజులు దక్షిణ మధ్య కాలువకు నీరు ఆగిపోయి ఉన్నాయి. దాన్ని అధికారులు తాత్కాలికంగా సరిచేసే చర్యలు చేపట్టారు. సుబ్బరాయసాగర్ గేటుపైకి లేవడం లేదు. నీరు మొత్తం తగ్గిపోయే వరకు ఏమి చేయలేమని అధికారులు చేతులెత్తేశారు. ఇలా అన్ని ప్రాజెక్టుల వద్ద కనీస మరమ్మతులు లేని పరిస్థితి కన్పిస్తోంది.

సంవత్సరం	బడ్జెట్ కేటాయింపులు (లక్షల్లో)	ఖర్చుపెట్టిన నిధులు
2013-14	1.78	1.22
2014-15	1.60	00
2015-16	1.19	0.68
2016-17	1.44	0.16
2017-18	118.19	118.19
2018-19	2..57	2.57
2019-20	0.39	0.39
2020-21	0.15	00
2021-22	0.02	00
2022-23	0.02	00
2023-24	00	00
2024-25	00	00

వీఆర్వో ఆడియో కలకలం..!

ఫోన్‌లో రైతునుంచి లంచం డిమాండ్

ప్రజాశక్తి-నార్పల

అనంతపురం జిల్లా నార్పల మండలం దగుమర్రి గ్రామానికి చెందిన వీఆర్వో లంచం అడిగినట్లు ఓ ఆడియో కలకలం రేగింది. బుధవారం నాడు ఈ ఆడియో వైరల్ కావడంతో లంచం వ్యవహారం బయటకు వచ్చింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... దగుమర్రి వీఆర్వోగా వెంకోబారావు పని చేస్తున్నారు. రైతు నుంచి భూమి మ్యుటేషన్ సంతకం కోసం లంచం డిమాండ్ చేస్తూ సదరు విఆర్ఒ ఫోన్లో బేరసారాలు సాగించారు. "మ్యూటేషన్ సంతకం కావాలంటే రూ.38 వేలు ఇవ్వాలు ఇవ్వండి.. లేకుంటే మీ విషయాన్ని తహశీల్దార్‌తోనే మాట్లాడుకోండి.' అంటూ సదరు విఆర్వో ఆ రైతుకు తెలియజేశారు. ఈయన మాట్లాడిన మాటలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఈ ఆడియో బయటకు రావడంతో మండలంలో రెవెన్యూ శాఖ ఎంత అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడుతున్నారంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇటీవలి కాలంలో రెవెన్యూ ఏ పని చేయాలన్నా కొందరు అధికారులు డబ్బులు అడుగుతున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

ఆలయాభివృద్ధికి రూ.3.60 కోట్లు మంజూరు

దేవాదాయశాఖ మంత్రి నుంచి ఎమ్మెల్యే దగ్గుపాటికి లేఖ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంతపురం నగరంలోని మొదటి రోడ్డు శ్రీ కాశీవిశ్వేశ్వర-కోదండరామ స్వామి ఆలయ పునర్ నిర్మాణానికి రూ.3.60కోట్లను రాష్ట్ర దేవాదాయశాఖ మంజూరు చేసింది. ఈమేరకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు లేఖ పంపారు. జిల్లాలో అత్యంత ప్రాముఖ్యత కల్గిన ఈ ఆలయం పునర్నిర్మాణం చేపట్టాలని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మొదటి నుంచి ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగా సంబంధిత మంత్రి, శాఖలకు విజ్ఞాపనలు అందించారు. దీనిపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సానుకూలంగా స్పందించి ఆలయ పునర్ నిర్మాణానికి ప్రభుత్వ నిబంధన ప్రకారం రూ.3.60కోట్లు మంజూరు చేశారు. మిగిలిన 20శాతం నిధులను విరాళాల ద్వారా ప్రజలు నుంచి సేకరించాలని సూచించారు. నిధులు విడుదల చేసి మంత్రికి ఎమ్మెల్యే దగ్గుపాటి కృతజ్ఞతలు తెలిపారు.

పద్మశ్రీని అభినందిస్తున్న అధ్యాపకులు

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్‌గా డాక్టర్ పూజారి పద్మశ్రీ

అనంతపురం : నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల తాత్కాలిక ప్రిన్సిపల్‌గా ఉన్న డాక్టర్ పూజారి పద్మశ్రీకి పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ కళాశాల విద్యాశాఖ డైరెక్టర్ నారాయణ భరత్‌గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకూ ప్రిన్సిపల్‌గా ఉన్న నాగలింగారెడ్డి ఆర్జేడిగా ఉద్యోగ విరమణ చేశారు. దీంతో పద్మశ్రీకి పూర్తి బాధ్యతలు అప్పగించారు. ఆమెకు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

షాపుల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌లో వ్యాపారాల నిర్వహణకు వీధి విక్రయదారులు దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ బాలస్వామి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. బెంగుళూరు-హైదరాబాద్ నేషనల్ ఫ్లై ఓవర్ కింద కళ్యాణదుర్గం- బళ్లారి బైపాస్ మధ్య ఖాళీ స్థలంలో నగరపాలక సంస్థ పరిధిలోని వీధి వ్యాపారుల జీవనోపాధి కోసం వంద షాపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వెండింగ్ మార్కెట్(స్మార్ట్ స్ట్రీట్)గా ఏర్పాటుకు టౌన్ వెండింగ్ కమిటీ నిర్ణయించిందన్నారు. వీధి విక్రయదారులు, స్వయం సహాయక సంఘాల కుటుంబ సభ్యులు ఈ నెల 4 నుంచి 8వ తేదీ లోపు మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా విభాగంలో దరఖాస్తులు, డాకుమెంట్స్ సమర్పించాలన్నారు. నగర పాలక సంస్థలో వీధి వ్యాపారులుగా నమోదైన వారు అర్హులన్నారు.

ఎరువుల లైసెన్స్ రద్దుకు ప్రతిపాదనలు

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం నగరంలో ఎరువుల హోల్‌సేల్ డీలర్ సిరుగుప్ప ఆగ్రో ఏజెన్సీ అనంతపురం జిల్లా ఎరువుల లైసెన్స్ రద్దు చేయాలని కోరుతూ ఎడిఎ జి.అల్తాఫ్ అలీఖాన్ ఆ శాఖ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపారు. గతంలో యూరియా పంపిణీలో అవకతవకలు పాల్పడినట్లు రేకు ఆఫీసర్ జిఎం అల్తాఫ్ అలీఖాన్ శిరుగుప్ప ఆగ్రో ఏజెన్సీని వివరణ కోరాగా, తాము చేసిన తప్పులను శిరుగుప్ప ఆగ్రో ఏజెన్సీ ఒప్పుకుంటూ వివరణ ఇచ్చింది. వారి వివరణ ఆధారంగా శిరుగుప్ప ఆగ్రో ఏజెన్సీపై చర్యలు తీసుకకోవాలని జిల్లా ఎరువుల లైసెన్స్ రద్దుకు ప్రతిపాదనలను జిల్లా వ్యవసాయ అధికారి ఉమా మహేశ్వరమ్మకు పంపినట్లు ఏడీఏ తెలిపారు.

కాలవ రమణ, జాకోబ్‌కు నివాళి

కాలవ రమణ, జాకోబ్‌కు నివాళి అర్పిస్తున్న పాత్రియులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

సమాజ హితం కోసం పని చేసిన సీనియర్ పాత్రికేయులు కాలవ రమణ, జాకోబ్‌ల సేవలు ఎనలేనివని పాత్రికేయుల సంఘాల నేతలు తెలియజేశారు. అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన సీనియర్ పాత్రికేయులు కాలవ రమణ, జాకోబ్‌లకు పాత్రికేయ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నాడు ప్రెస్‌క్లబ్‌లో సంతాపసభ నిర్వహించారు. కాలవ రమణ, జాకోబ్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాత్రికేయ రంగంలో వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఆజాద్, భాస్కర్ రెడ్డి, పాత్రికేయ సంఘాల నాయకులు అనిల్ కుమార్ రెడ్డి, భూపాలం సతీష్, భుజంగరావు, ఖాన్, పరంధామ, బికారి, మల్లికార్జున, మల్లికార్జున శర్మ, మల్లికార్జునరావు, ఉదయం రామక్రిష్ణ, శంకర్ పాల్గొన్నారు.

సిఐటియు మహాసభలను జయప్రదం చేద్దాం

బేవరేజ్ హమాలీ యూనియన్ కార్యదర్శి రామాంజనేయులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

డిసెంబర్ 31, 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నం జరుగుతున్న సిఐటియు అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని బేవరేజ్ హమాలీ యూనియన్ కార్యదర్శి రామాంజినేయులు కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం నాడు సిఐటియు ఆధ్వర్యంలో అనంతపురం రూరల్ మండలం సోములదొడ్డి వద్ద బేవరేజ్ హమాలీలతో కలిసి మహాసభల పోస్టర్ల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ సిఐటియు 18వ అఖిల భారత మహాసభలు ఆంధ్రప్రదేశ్లో జరగడం కార్మిక వర్గానికి ఎంతో మేలుచేస్తుందన్నారు. జిల్లా నుంచి కార్మికులు పెద్ద సంఖ్యల మహాసభ, బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేస్త్రి నాగార్జున, తిరుపాలు, పెద్దన్న, మారుతి, మోహన్ బాబు, రమణ, అంజిన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, చిన్నారెడ్డి, రాజు, శివశంకర్ రెడ్డి, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

అరటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

అరటి పంటను పరిశీలిస్తున్న సిఐటియు, రైతుసంఘం నాయకులు

ప్రజాశక్తి-రాప్తాడు

వివిధ కారణాలతో పంట నష్టపోయిన అరటి రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అన్ని విధాలా ఆదుకోవాలని సిఐటియు, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. వారు బుధవారం మండలంలోని రామినేపల్లి గ్రామంలో రైతు పెద్దిరెడ్డి సాగు చేసిన అరటి పంటను పరిశీలించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మన్నీల రామాంజనేయులు మాట్లాడుతూ రైతు పి.పెద్దిరెడ్డి 6 ఎకరాల్లో అరటి పంట సాగు చేయగా ప్రస్తుతం 3 ఎకరాల్లో పంట కోత దశలో ఉందన్నారు. ఎకరాకు సుమారు రూ. 2 లక్షల దాకా పెట్టుబడి అయిందన్నారు. అయితే పంటను కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ఎవరూ రాకపోవడం వల్ల తోటలోనే పండ్లు మాగిపోయాయన్నారు. దీంతో రైతు తీవ్రంగా నష్టపోయారన్నారు. పాలకులు చెప్పేలా నిజంగా ఇది రైతు ప్రభుత్వం అయితే జిల్లాలో అరటి పంట ఎంత సాగైంది.. దిగుబడి ఎంత వస్తుంది.. మార్కెట్‌లో గిట్టుబాటు ధర పరిస్థితి ఏమిటి..?, తదితర అంశాలను ముందుగాఏ అంచనా వేసి ఉండేదన్నారు. అలా చేయకపోవడంతో నేడు అరటి రైతు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాడన్నారు. ఇకనైనా ప్రభుత్వమే మార్కెట్ సౌకర్యం కల్పించి గిట్టుబాటు ధర కనీసం కిలో రూ. 10 చొప్పున కొనుగోలు చేసి హాస్టళ్లు, ఆసుపత్రులకు సరఫరా చేయాలని కోరారు. లేనిచో రైతులు, ప్రజా సంఘాలతో కలిసి పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. వారి వెంట రైతు సంఘం నాయకులు పోతలయ్య, రైతు పి.పెద్దిరెడ్డి, మహేంద్ర, రాముడు ఉన్నారు.

'శ్రీరామిరెడ్డి' కార్మికులపై రాజకీయ వేధింపులు తగదు

ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బిహెచ్.రాయుడు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులపై రాజకీయ వేధింపులు ఆపాలని ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బిహెచ్.రాయుడు డిమాండ్ చేశారు. పట్టణంలోని రెవెన్యూ కార్యాలయం వద్ద కార్మికులు చేపట్టిన రిలేదీక్షలు 17వ రోజైన బుధవారం కూడా కొనసాగాయి. రాయుడు మాట్లాడుతూ చట్టవిరుద్ధంగా కార్మికుల వేతనం తగ్గిచండం, వేధింపులకు పాల్పడడంతో పాటు బెదిరించి ఖాళీ బాండ్లపై సంతకాలు చేయించుకున్న కాంట్రాక్టర్ అడపాల వెంట్రావు, ఆయన అనుచరులు గౌతమ్, కిరణ్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వారికి సిఐటియు తాలుకా అధ్యక్షుడు రంగనాథ్, కార్మికులు వన్నూరుస్వామి, అశోక్, నాగరాజు, తదితరులు మద్దతు తెలిపి దీక్షలో కూర్చున్నారు. రాత్రింబవళ్లు కష్టపడి ప్రజలకు తాగునీరందించే కార్మికుల సమస్యలపై ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-శింగనమల

దయ్యాలకుంటపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ అధికారులు

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు. 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని సూచించారు. వైసిపి ప్రభుత్వంలో సాగునీటి కాలువలు నిర్లక్ష్యానికి గురి కాగా కూటమి ప్రభుత్వం రూ. కోట్లు వెచ్చించి మిడ్ పెన్నార్ డ్యాం గేట్ల మరమ్మతులు, సిమెంట్ కాంక్రీట్ పనులు, కాలువల్లో వ్యర్థాలు, బండరాళ్లు, కంప చెట్ల తొలగింపు, తదితర పనులు చేపట్టి చివరి ఆయకట్టు వరకు నీరందిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా శాస్త్రవేత్త మల్లేశ్వరం, అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

నార్పల : 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో భాగంగా స్థానిక వెలుగు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు. వారు రైతులు, పాడి రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. మండల వ్యవసాయ అధికారి సి.చెన్నవీరస్వామి ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను వివరించి వినియోగించుకోవాలని సూచించారు. పశు సంవర్ధక శాఖ అధికారి సాయి సుప్రజ పశు పోషణ, టీకాలు, పశు బీమా, తదితర అంశాలను వివరించారు.

బుక్కరాయసముద్రం : రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని మండలంలోని దయ్యలకుంటపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించారు. రైతుసేవ కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఆత్మ, ఆచార్య యన్‌జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు, పశుసంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పంటల సాగు, ఎరువుల వినియోగం తదితర వాటి గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్యామ సుందర రెడ్డి, ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మలత, శాస్త్రవేత్త శశికళ, పాల్గొన్నారు.

యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

జెఎన్‌టియు వైస్‌ఛాన్స్‌లర్ హెచ్.సుదర్శన రావు

మాట్లాడుతున్న వైస్‌ఛాన్స్‌లర్ హెచ్.సుదర్శన రావు

ప్రజాశక్తి,-అనంతపురం

అనంతపురం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సహకారంతో యువత సృజనాత్మక ఆలోచనలతో ముందుకెళ్లి భవిష్యత్ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జెఎన్‌టియు ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శన రావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతపురం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పార్క్ మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. స్టార్టప్‌లపై ఆసక్తి ఉన్న యువత, సైన్స్, ఇంజనీరింగ్ విద్యార్థులు, ఔత్సాహికవేత్తలు ఇందులో పాల్గొన్నారు. ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులు నూతన ఆలోచనల అభివృద్ధి, స్టార్టప్ స్థాపన దిశగా మార్గదర్శకత అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వైస్‌ఛాన్సలర్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, ఇండస్ట్రియల్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ యాదవ్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ప్రతాప్ రెడ్డి, ఎస్‌కెయు అటల్ ఇంకుబేషన్ సెంటర్ ప్రతినిధి చంద్రమౌళి, సెంట్రల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ అభిషేక్ పాల్, రతన్ ఇంకుబేషన్ సెంటర్ సిబ్బంది ఇన్నోవేషన్, స్టార్టప్ ఎకోసిస్టమ్, కొత్త వ్యాపారాల్లో అవకాశాలు, సాంకేతికత ప్రాధాన్యం వంటి అంశాలపై సూచనలు అందించారు.

యుటిఎఫ్ పది మోడల్ ప్రశ్నపత్రాల పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

యుటిఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన పదో తరగతి మాదిర ప్రశ్నాపత్రాల పుస్తకాన్ని గార్లదిన్నె మండలం మర్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విడుదల చేశారు. బుధవారం నాడు మండలం విద్యాశాఖ అధికారి వెంకటరమణ నాయక్, ప్రధానోపాధ్యాయులు నాగరాజు చేతుల మీదుగా వీటిని ఆవిష్కరించి, పదోతరగతి విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు రమణయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఇఒ, ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులు రమణయ్య, బసవరాజు, శ్రీలత, శ్రీనివాస బాబు, దేవదానం, ముక్తియర్, కృష్ణవేణులు వారి సొంత డబ్బులతో ఈ పుస్తకాలను ఉచితంగా అందించడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు వీటిని బాగా చదువుకుని పదోతరగతిలో మంచి ఫలితాలు సాధించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

ఫిబ్రవరిలోపు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్‌లు ఇవ్వండి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఖజానా శాఖ డిడి జి.రమణయ్య

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు తమ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లను జనవరి 1వ తేది నుంచి ఫిబ్రవరి నెలాఖరు లోపు ఎక్కడ నుంచి అయినా సమర్పించవచ్చని జిల్లా ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ జి.రమణయ్య తెలిపారు. బుధవారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెన్షనర్‌లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ ఇతర అంశాలపై ఎన్జీవో హోంలో అవగాహన సదస్సు నిర్వహించారు. పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి.పెద్దన్న గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో డిడి రమణయ్య పాల్గొని మాట్లాడారు. డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్‌లను ఫిబ్రవరిలోపు తప్పనిసరిగా పెన్షనర్‌లు ప్రభుత్వానికి అందించాలని సూచించారు. జిల్లా ఖజానా శాఖ కార్యాలయం, ఎస్‌టిఒ కార్యాలయాల్లో పెన్షనర్‌లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. విదేశాల్లో ఉన్న వారు తమ డిఎల్‌సిని అక్కడ ఉన్న ఎంబిసి కార్యాలయంలో సర్టిఫై చేయించుకుని ఎస్టీవోకు వీడియో కాల్ ద్వారా తెలియజేస్తే వారి డిఎల్‌సి ఆమోదించబడుతుందన్నారు. పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి.పెద్దన్నగౌడ్ మాట్లాడుతూ పెన్షనర్‌లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సత్వర సేవలందిస్తున్న ఎస్టీవో లక్ష్మి, అనంతయ్య, సిబ్బంది మసూద్ వలి వారి బృందంకు ధన్యవాదములు తెలిపారు. అనంతరం డిడిని పెన్షనర్ల సంఘం నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శీలా జయరామప్ప, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రభాకర్ పాల్గొన్నారు.

అరటి రైతులకు అవగాహన

ప్రజాశక్తి-నార్పల, పుట్లూరు

మండలంలోని నడిమిపల్లి గ్రామంలో బుధవారం ఉద్యాన అధికారి నెట్టికంటయ్య పర్యటించారు. ఆయన రైతులు సాగు చేసిన అరటి తోటలను పరిశీలించి వారికి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ప్రధానంగా పంట ఎదుగుదల, దిగుబడి, తెగుళ్ళ, నివారణ మందులను సూచించారు. సిఫా రసు చేసిన మేరకు ఎరువులు వాడాలని, మోతాదుకు మించి వాడరాదని సూచించారు. అలాగే పుట్లూరు మండలంలోని మడుగుపల్లి గ్రామంలోఉద్యాన శాస్త్రవేత్త శ్రీనివాసులురెడ్డి పర్యటించారు. ఆయన అరటి పంటను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. వారి వెంట ఉద్యాన సహాయ సంచాలకులు దేవానంద్, ఉద్యాన అధికారి నెట్టికంటయ్య, ఉద్యాన విస్తరణ అధికారి రామాంజనేయులు, విహెచ్ఎ నదియా, రైతులు ఉన్నారు.

నార్పలలో అరటి తోటను పరిశీలిస్తున్న అధికారులు

పొలాలకు దారి చూపాలని వినతి

ప్రజాశక్తి-బొమ్మనహళ్

పొలాలకు వెళ్లేందుకు దారి చూపాలని కోరుతూ బుధవారం మండలంలోని ఏలంజి గ్రామ రైతులు తహశీల్దార్ మునివేలుకు వినతిపత్రం అందజేశారు. రైతులు మాట్లాడుతూ గ్రామం నుంచి పొలాలకు వెళ్లే దారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సెప్ట్‌లో దారి ఉండి, అయినా దానికి ఇరువైపులా ఉన్న రైతులు దారిని పూర్తిగా మూసి వేసి పంట సాగు చేశారన్నారు. కనీసం ఎద్దుల బండి వెళ్లాలన్న తమ పొలాల గుండా వెళ్లకూడదని అడ్డుకుంటున్నారని వాపోయారు. స్పందించిన తహశీల్దార్ దారి సమస్యను పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు.

రేషన్‌కార్డు ఉంటేనే 'ఉపాధి' జాబ్‌కార్డ్

బొమ్మనహళ్ : కూలీలకు రేషన్‌కార్డు ఉంటేనే ఉపాధి హామీ జాబ్‌కార్డ్ వస్తుందని ఎపిఒ లక్ష్మీకాంతబాయ్ తెలిపారు. మండలంలోని ఉపాధి హామీ కార్యాలయంలో సుమారు 50 మంది జాబ్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారు. 20 రోజులైనా జాబ్ కార్డు రాలేదు. దీంతో పలువురు ఎపిఒను కలిసి జాబ్‌కార్డులపై ఆరా తీశారు. స్పందించిన ఎపిఒ మాట్లాడుతూ దరఖాస్తులు పంపామని అనంతపురం నుంచి విజయవాడకు వెళ్లిన తర్వాత జాబ్‌కార్డులు వస్తాయని, అందుకు సుమారు 20 రోజులు పడుతుందని తెలిపారు.

నేడు పుట్లూరులో ఎమ్మెల్యే ప్రజాదర్బార్

పుట్లూరు : స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద గురువారం ప్రజాదర్బార్ నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ అలివేలమ్మ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హాజరవుతారని, ప్రజలు తమ సమస్యలపై అర్జీలు ఇవ్వవచ్చని ఆమె తెలిపారు.

జగన్‌ను కలిసిన వైసిపి మండల నాయకులు

ప్రజాశక్తి-శింగనమల

వైసిపి అధినేత, మాజీ సిఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డిని బుధవారం తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎస్ఆర్‌పి కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల మాజీ కన్వీనర్ చిక్కేపల్లి బాలకృష్ణ, చిక్కేపల్లి మల్లికార్జున, అంజన్‌రెడ్డి, మహేశా నాయకులు రమాదేవి, ఓబులేసు, తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు జగన్‌కు కనకదాసు చిత్రపటాన్ని బహూకరించారు.

నార్పల డిప్యూటీ ఎంపిడిఒగా సుజాత

ప్రజాశక్తి-నార్పల

మండల డిప్యూటీ ఎంపిడిఒగా ఎస్.సుజాత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె ఎంపిడిఒ మమతాదేవిని మర్యాదపూర్వకంగా కలిశారు. డిప్యూటీ ఎంపిడిఒను కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శేషారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సుబహాన్, జూనియర్ అసిస్టెంట్ రవీందర్‌రెడ్డి, టైపిస్ట్ జగన్నాథ్‌రెడ్డి, సురేష్, పార్వతమ్మ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో ఎన్ని సచివాలయాలు ఉన్నాయి, ఎంతమంది సచివాలయ ఉద్యోగులు ఉన్నారు, తదితర వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. సచివాలయాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ గ్రామీణ ప్రాంత ప్రజలకు సచివాలయ ఉద్యోగుల సేవలు పూర్తిస్థాయిలో అందేలా తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు నాగనితీష్

ప్రజాశక్తి-రాప్తాడు

మండలంలోని గొల్లపల్లి సమీపంలో ఉన్న మాంటిస్సోరి ఎలైట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఎన్.నాగనితీష్ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఎండి కృష్ణభరత్, కరస్పాండెంట్ కృష్ణవేణి, ప్రిన్సిపల్ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఇటీవల అనంతపురంలోని ఎల్ఆర్‌జి స్కూల్‌లో జరిగిన సూపర్ సీనియర్ హ్యాండ్ బాల్ పోటీల్లో నాగనితీష్ ఉత్తమ ప్రదర్శన కనబరిచాడన్నారు. నాగనితీష్ ఈ నెల 5, 6 తేదీల్లో కర్నూలులో జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొంటున్నారు. ఎంపికైన విద్యార్థినితో పాటు కోచ్ మంజును వారు అభినందించారు.

న్యాయవిజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో బుధవారం న్యాయవిజ్ఞానంపై ప్రిన్సిపల్ డాక్టర్ పి.హర్షలత ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాజనీతి శాస్త్రం విభాగం అధిపతి డాక్టర్ టిఎస్.శ్యామ్‌ప్రసాద్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ప్రముఖ న్యాయవాది కెసి.ఉమేష్‌చంద్ర యాంటీ ర్యాగింగ్, పోక్సో చట్టం, హ్యూమన్ ట్రాఫికింగ్, ఇతర న్యాయపరమైన ప్రాథమిక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పి.సూర్యనారాయణరెడ్డి, ప్రభావతి, శేషయ్య, జ్యోత్స్న, రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

రేపు జూనియర్ కళాశాలలో పిటిఎం

రాయదుర్గం : ఈ నెల 5వ తేదీ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ టి.విజయలక్ష్మి ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లి లేదా తండ్రి సమావేశానికి తప్పకుండా హాజరై తమ పిల్లల గురించి తెలుసుకోవాలన్నారు.

తోపుదుర్తిలో విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు


విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

కూటమి ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించామని, అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. మండలంలోని తోపుదుర్తి గ్రామంలో రూ. 2.72 కోట్లతో నిర్మించిన 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్, రూ. 60 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. విద్యుత్ సమస్యతో రైతులు పంటలను కాపాడుకునేందుకు ఇబ్బందులు పడుతుండగా సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయించామన్నారు. గత టిడిపి హయాంలో ప్రారంభించిన ఏ ఒక్క పనినీ కమీషన్ల కోసం మాజీ ఎమ్మెల్యే ముందుకు సాగనివ్వ లేదన్నారు. సొంత గ్రామానికి రోడ్డు వేయించలేని అసమర్థుడు ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఇళ్ల నిర్మాణాల పేరుతో రూ. 80 కోట్లు దోపిడీ చేశారన్నారు. రైతులకు ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరులో కూడా గతంలో పార్టీ చూశారని, ఇప్పుడు అలాంటి పరిస్థితి ఎక్కడా లేదన్నారు. గ్రామంలో మారెమ్మ ఆలయం నిర్మాణం, పలు పనులపై ప్రజలు విన్నవించగా అన్నింటినీ త్వరలోనే చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అంతకుముందు ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు.

వామపక్ష పార్టీలను బలోపేతం చేద్దాం

ప్రజాశక్తి-యాడికి

వామపక్ష పార్టీలను బలోపేతం చేసుకుందామని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు పిలుపునిచ్చారు. సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్‌రఫీని బుధవారం ఆయన నివాసంలో ఓబులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఓబులు, రఫీ మాట్లాడుతూ నిరుపేద, బడుగు, బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై కూడా వారు చర్చించారు. కార్యక్రమంలో తాడిపత్రి నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు ఓబిరెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఉమాగౌడ్, తాడిపత్రి పట్టణ కార్యదర్శి నరసింహారెడ్డి, తాడిపత్రి భవన నిర్మాణ సంఘం కార్యదర్శి హనుమంతురెడ్డి, తాడిపత్రి సిఐటియు ప్రాజెక్ట్ లీడర్ మహాలక్ష్మి, యాడికి మండల సిఐటియు నాయకులు బషీర్ అహమ్మద్, మాయకుంట్ల మోహన్, పెద్దన్న, సిపిఐ నాయకులు శ్రీరాములు, మహబూబ్ రబ్బాని, సర్దార్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ కానిస్టేబుల్ కుటుంబానికి నగదు అందజేస్తున్న ఎస్పీ

ట్రాఫిక్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థికసాయం

అనంతపురం : ఇటీవల మృతి చెందిన ట్రాఫిక్ కానిస్టేబుల్ కుటుంబానికి సహచరులు బుధవారం ఎస్పీ పి.జగదీష్ చేతుల మీదుగా రూ. 4,31,200 అందజేశారు. అనంతపురం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న సతీష్‌కుమార్ ఇటీవల మృతిచెందారు. 2011 బ్యాచ్‌కు చెందిన పోలీసులందరూ కలిసి ఈ మొత్తాన్ని పోగు చేసి, ఎస్పీ ద్వారా అతడి భార్య మంజుకి అందజేశారు. దీంతో ఎస్పీ 2011 బ్యాచ్ కానిస్టేబుళ్లను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, గాండ్ల హరినాథ్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి దరఖాస్తు చేసుకోండి

నార్పల : గ్రామాల్లో భజన మందిరాల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకోవాలని గూగూడు కుళ్లాయిస్వామి ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకేతపురం శోభ ఓ ప్రకటనలో తెలిపారు. నిర్మాణ స్థలం ఆధారంగా మందిరాలను టైప్ ఎ, బి, సిలుగా విభజించి టిటిడి శ్రీవాణి ట్రస్ట్ రూ. 10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకూ నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. స్థల వివరాలు, యజమాని ఎన్‌ఒసిని జతచేసి, దరఖాస్తును సంబంధిత దేవాదాయ శాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు.

ఐపిఎస్‌ను కలిసిన ఐఎఎస్

తాడిపత్రి : పట్టణంలోని ఎస్‌డిపిఒ ఆఫీస్‌లో బుధవారం ఎఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిని ట్రెయినీ ఐఎఎస్ సచిన్ రహర్ మర్యాదపూర్వకంగా కలిశారు. సచిన్ రహర్ తాడిపత్రి తహశీల్దార్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. దీంతో ఆయన రోహిత్ కుమార్ చౌదరిని ఆయన కార్యాలయంలో కలిసి పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

రైల్వే లోకో షెడ్‌లో రక్తదాన శిబిరం

గుత్తి : పట్టణంలోని రైల్వే డీజిల్ ఎలక్ట్రికల్ లోకో షెడ్ 62వ వార్షికోత్సవం పురస్కరించుకొని రైల్వే అధికారులు బుధవారం లోకో షెడ్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరాన్ని ఎడిఎంఇ జాన్‌సాబ్ ప్రారంభించగా 102 మంది రైల్వే ఉద్యోగులు, కార్మికులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో సీనియర్ డిఎంఇ రమేష్, ఎస్ఎస్సి జనరల్ మెకానికల్ ఇంజినీర్ శ్రీనివాస్, అనంతపురం రైల్వే ఆసుపత్రి డాక్టర్ పూజిత, సిబ్బంది, రైల్వే కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్‌కు నివాళి

గుత్తి : పట్టణంలోని రాష్ట్ర పెన్షనర్స్ భవనంలో బుధవారం ఆ సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధుడు, భారత తొలి రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ జయంతి సభ నిర్వహిం చారు. సంఘం సభ్యులు రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సంఘం తాలూకా కోశాధికారి జెన్నే కుళ్లాయి బాబు, ఉపాధ్యక్షుడు షేక్షావలి, కార్యదర్శి రామ్మోహన్, సభ్యులు నారాయణరెడ్డి, దేవదాస్, లక్ష్మీనారా యణరెడ్డి, గోవిందప్ప, చెన్నారెడ్డి, నారాయణశెట్టి, శామ్యూల్, మద్దిలేటి, నరసింహులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు అవగాహన

అనంతపురం : నగరంలోని కెఎస్ఆర్ జూనియర్ కళాశాల, కెఎస్‌డి హైస్కూల్‌లో బుధవారం టూ టౌన్ ఎస్ఐ రుషేంద్రబాబు విద్యార్థినులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ప్రధానంగా శక్తి యాప్ డౌన్‌లోడ్, వినియోగం, మహిళలు, చిన్నారుల రక్షణ చట్టాలు, బాల్య వివాహ చట్టాలు, డయల్ -100/112,1098,181 నంబర్ల ఉపయోగాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉందని, మరో పదేళ్ల చంద్రబాబే సిఎం అని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తెలిపారు. శెట్టూరు మండలం చిన్నంపల్లి గ్రామంలో బుధవారం నిర్వహిం చిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. రైతులకు రాయతీపై డ్రిప్, స్ప్రింక్లర్లు అందిస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అరటి రైతులను ఆదుకుంటామన్నారు. నాణ్యమైన విత్తనాలు అందించే చిన్నపరిశ్రమ ఏర్పాటు చేయడానికి మహిళా రైతు తిమ్మక్క ముందుకు రాగా బ్యాంకు ద్వారా రుణం ఇప్పిస్తామని, తన వంతు రూ. 50 వేలు ప్రోత్సాహకం అందిస్తానని ఎమ్మెల్యే ప్రకటించారు. గత పాలకులు బిటిపికి హంద్రీనీవా నీరు తీసుకొస్తామని గాలి మాటలు చెప్పగా తాము ఆచరణలో చూపామన్నారు. నియోజకవర్గంలో బ్రాందీ షాపులతో తనకు ఎలాంటి సంబంధం లేదని, టెండర్లు దక్కించుకున్న వారు నిర్వహిస్తున్నారని స్పష్టం చేశారు. ప్రాజెక్టులకు అవసరమైన కంకర కోసం కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో క్వారీల ఏర్పాటుకు గనుల శాఖ అనుమతులు ఇస్తుందన్నారు. ప్రాజెక్టులు పూర్తికాగానే వాటిని తొలగిస్తారన్నారు. అయితే అవగాహన లేని వారు క్వారీలపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అనంతరం రూ. 13 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎడిఎ ఎల్లప్ప, ఏవో వాసుకీరాణి పాల్గొన్నారు.

ప్రజాగ్రీవెన్స్‌లో అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

ప్రజాగ్రీవెన్స్‌లో అర్జీల స్వీకరణ

చిన్నంపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్‌లో ఎమ్మెల్యే ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వాటిని మండలస్థాయి అధికారులకు చేర వేసి వెంటనే వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. సీసీ రోడ్లు, డ్రెయినేజీలు ఏర్పాటు చేస్తామని, తాగునీటి సమస్య తీరుస్తామని, బస్సు సౌకర్యం కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామంలో నిర్మించిన కమ్యూనిటీ భవనం బిల్లు మంజూరు చేయించాలని కోరగా ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో చర్చించారు. గ్రామంలో వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటుకు ఎమ్మెల్యే రూ. 50వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో వసంతబాబు, తహశీల్దార్ ఈశ్వరమ్మ, మార్కెట్ యార్డ్ ఛైర్‌పర్సన్ లక్ష్మిదేవి, సర్పంచి అనురాధ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన వివరాలు

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు గురువారం పలు ప్రాంతాల్లో పర్యటిస్తారని ప్రజావేదిక నుంచి ఓ ప్రకటన వెలువడింది. ఉదయం స్థానిక రాయదుర్గం రోడ్డులోని నగరవనాన్ని సందర్శిస్తారు. ఆ తర్వాత అన్న క్యాంటీన్‌ను పరిశీలిస్తారు. అనంతరం బ్రహ్మసముద్రం మండలం కన్నేపల్లి గ్రామం వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తారు. ఎమ్మెల్యే పర్యటనలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొనాలని సూచించారు.

ఎమ్మెల్యేని కలిసిన రూరల్ సిఐ

ఎమ్మెల్యేని కలిసిన రూరల్ సిఐ

కళ్యాణదుర్గం రూరల్ : మండల రూరల్ సిఐగా బాధ్యతలు చేపట్టిన గణేష్ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో శాంతి భద్రతల విషయంలో రాజీ పడకుండా పని చేయాలని ఎమ్మెల్యే సిఐకు సూచించారు.

CHANGE OF NAME

I, Vadith Bapuji Naik (Old Name) S/o Vadith Dharme Naik, R/o.1-275, Yerravankapalli, Vellamaddi Post, Nallamada Mandal- 515501, Nallamada, Ananthapur Distr., A.P. I Changed my name to **VADITYA BAPUJI NAIK.** Henceforth, I Will be Known as **VADITYA BAPUJI NAIK (NEW NAME).**

వేతనం ఇవ్వలేదని యజమాని ఇంట్లో చోరీ

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఎఎస్పీ రోహిత్ చౌదరి

గనిలో పనిచేసేందుకు నెలకూలీలుగా వెళ్లిన వారికి కొన్ని నెలలుగా వేతనం ఇవ్వకపోవడంతో వారు యజమానికి చెందిన వస్తువులను ఎత్తుకెళ్లారు. దీనిపై కేసు నమోదు కావడంతో పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి బుధవారం నాడు విలేకరులకు వెల్లడించారు. మండలంలోని కోనాపురం గ్రామ సమీపంలో ఉన్న శ్యామ్‌కిరణ్‌కు చెందిన గనిలో నిల్వ ఉంచిన పేలుడు పదార్థాలు ఇటీవల చోరీకి గురయ్యాయి. యజమాని ఫిర్యాదు మేరకు విచారణ చేయగా అతని వద్ద పని చేస్తున్న యాడికి మండలం చందన గ్రామానికి చెందిన నగరి రవికుమార్ వీటిని ఎత్తుకెళ్లినట్లు తేలింది. ఇతను తనకు పరిచయం ఉన్న పామిడిలోని నాగిరెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న చిట్టావుల రాము, గార్లదిన్నె మండలం కల్లూరులో నివాసం ఉంటున్న ఉప్పర వీరేష్ అనే వ్యక్తులతో కలిసి సోమవారం రాత్రి దొంగతనానికి పాల్పడ్డారు. విలువైన పేలుడు పదార్థాలను ఎత్తుకెళ్లడంతో ఏఎస్పీ రోహిత్ రంగప్రవేశం చేసి విచారణ ప్రారంభించారు. చోరి జరిగిన 24గంటల్లో దొంగలను పట్టుకున్నారు. తనకు రావాల్సిన జీతం ఇవ్వనందుకే వీటిని ఎత్తుకెళ్లినట్లు నిందితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ రామసుబ్బయ్య, ఎస్ఐలు ఆంజనేయులు, నాగేంద్రప్రసాద్, శిక్షణ ఎస్ఐ చంద్రశేఖరరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమేమనగా స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, కల్లూరు శాఖ వారు బ్యాంకుకు సంబంధించిన పత్రాలను 24.10.2025వ తేదిన అనంతపురమునకు తీసుకొని వెళ్లుచుండగా విక్రయపత్రము నెం.6760/2016 గంజాం సురేష్ కుమార్‌కు సంబంధించినది పోగుట్టుకు పోయినది. ఈ పత్రము కల్లూరు మరియు గార్లదిన్నె మధ్య పోయినది. దీని విషయమై సదరు బ్యాంకు వారు గార్లదిన్నె పోలీసు స్టేషన్ నందు 29.11.2025వ తేదిన ఫిర్యాదు చేసినారు. పోలీసు వారు కూడ పత్రము దొరకలేదు అని తెలిపినారు. కావున అందరికి తెలియజేయునది ఏమనగా, పత్రము దొరికినచో పై తెలిపిన బ్యాంకు నందు గానీ, అడ్వకేటు గారికి గానీ ఇవ్వవలసినదిగా కోరుచున్నాము. లేనియెడల పై పత్రమునకు సంబంధించిన నకలు కాపిని ఒరిజినలుగా తీసుకొనబడును.

తేది : 03.12.2025

SRI M.SREEDHAR
ADVOCATE, GOOTY.
MOBILE No. 98494 83653

వెన్నపూసపల్లిలో బొలెరోకు నిప్పు

క్లూస్ టీంతో పోలీసుల తనిఖీలు

ప్రజాశక్తి-యల్లనూరు

మంటల్లో కాలిపోయిన బోలేరో

మండల పరిధిలోని వెన్నపూసపల్లి గ్రామంలో విజయ్‌కుమార్ అనే వ్యక్తికి చెందిన బొలెరో వాహనానికి మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. దీంతో వాహనం కాలిపో యింది. ఇందుకు సంబంధించి బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... విజయ్ కుమార్ కు బోలెరో వాహనం నడుపుకుని జీవనం సాగించే వాడు. అరటి పండ్ల విక్రయ కంపెనీతో ఒప్పందం చేసుకుని పండ్లను ఎగుమతి చేసేవారు. గత 15 రోజుల నుంచి వాహనాన్ని ఇంటి వద్దనే ఉంచు కున్నాడు. ఈ క్రమంలతో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దానికి నిప్పుపెట్టారు. విషయం తెలుసుకున్న సిఐ సత్యబాబు, ఎస్ఐ రామాంజనేయరెడ్డి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌తో గ్రామానికి వెళ్లారు. ఘటనా స్థలాన్ని క్షణంగా పరిశీలించి వివరాలు సేకరించారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

Before The Principal Motor Accident Claims Tribunal : Nellore
M.V.O.P.No. 392 / 2025

1. Tippareddy Sravani
and 3 others - Claimants
Versus
1. Yerukala Ramanji
and 2 others - Respondents

Notice

To,
R3. Analu Karunakar,
S/o **Nadipi Kadirappa,** Marur Village, Rapthadu Mandal, Anantapur District.

పై నెంబరున క్లయిమెంట్స్ మీపై నష్టపరిహారములు కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియు న్నారు. సదరు పిటిషన్‌లో 3వ రెస్పాండెంట్ అయిన మీకు నోటీసు నిమిత్తం **తే09-12-2025ది** కి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

అళహరి చంద్రశేఖర్, బి.కాం., ఎల్.ఎల్.బి.,
క్లయిమెంట్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **89190 61981**

ప్రభుత్వ వైద్య కళాశాలకు రాష్ట్రస్థాయి ప్రతిభా అవార్డు

ప్రజాశక్తి-అనంతపురం


మంత్రి నుంచి అవార్డు అందుకుంటున్న ప్రొఫెసర్లు

ప్రభుత్వ వైద్య కళాశాల మైక్రోబయాలజీ విభాగంలోని హెచ్ఐవి వ్యాధి నిర్ధారణ పరీక్ష కేంద్రాలు స్టేట్ రిఫరెన్స్ లాబొరేటరీ, వైరల్ లోడ్ లాబొరేటరీలకు రాష్ట్ర స్థాయి ఉత్తమ ల్యాబ్‌గా ప్రతిభా అవార్డు లభించింది. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 1వ తేదీ విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నుంచి మైక్రోబయాలజీ విభాగంలో పనిచేస్తున్న అసోసియేట్ ప్రొఫెసర్లు, స్టేట్ రిఫరెన్స్ లేబరేటరీ, వైరల్ రోడ్ లాబరేటరీ ఇన్‌ఛార్జిలు డాక్టర్ హైమావతి, డాక్టర్ శైలజ, టెక్నికల్ ఆఫీసర్లు డాక్టర్ పరిటాల అనురాధ, డాక్టర్ నాగమణి ప్రశంసాపత్రం, మెమెంటో అందుకున్నారు. వారికి ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎం.విజయశ్రీ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెఎల్. సుబ్రహ్మణ్యం, మైక్రో బయాలజీ విభాగాధిపతి ఆచార్య డాక్టర్ బి.శాంతిరెడ్డి అభినందనలు తెలిపారు.

21నుంచి పల్స్ పోలియో

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని డిఎంహెచ్ఒ కార్యాలయంలో బుధవారం జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ నాగశశిభూషణ్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 21, 22, 23 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా ఐదేళ్ల లోపు పిల్లలకు పల్స్ పోలియో వ్యాధి నిర్మూలన టీకాల కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా సమర్థవంతంగా అమలు చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవాలని ఆదేశించారు. సమావేశంలో అధికారులు ఓబులు, విష్ణుమూర్తి, కిషోర్ కుమార్, రాజు, జగన్నాథం, తదితరులు పాల్గొన్నారు.

'విద్యుత్ రక్షక్'ను ప్రారంభించిన మంత్రి

ప్రజాశక్తి-అనంతపురం

'విద్యుత్ ప్రమాదాలు-నివారణ'పై వినియోగదారులు, రైతులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటుచేసిన 'విద్యుత్-రక్షక్' వాహనాన్ని బుధవారం మంత్రి పయ్యావుల కేశవ్ నగరంలోని శారద నగర్‌లో ఉన్న విద్యుత్ కార్యాలయ ప్రాంగణంలో ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలను నియంత్రిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టింద న్నారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు, పారిశ్రామికవేత్తలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు. కార్యక్రమం లో విద్యుత్ శాఖ ఎస్ఈ శేషాద్రి, ఈఈ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'విద్యుత్-రక్షక్' వాహనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

'అనంతలక్ష్మి'లో ప్రాంగణ నియామకాలు

ప్రజాశక్తి-అనంతపురం

నగర శివారులోని అనంతలక్ష్మి ఇంజినీ రింగ్ కళాశాలలో బుధవారం ప్రాంగణ నియామ కాలు నిర్వహించారు. అందులో చివరి సంవత్సరం బిటెక్ కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ ఇంజినీ రింగ్ విద్యార్థులు 400 మంది పాల్గొన్నారని ప్రిన్సిపల్ డాక్టర్ కుటాల శ్రీనివాసులు తెలిపారు. వివిధ రౌండ్లలో ఇంటర్వ్యూలు నిర్వహించిన కంపెనీ ప్రతినిధులు 139 మందిని ట్రైనీ ఇంజినీర్లుగా ఎంపిక చేశారు. వారికి రూ. 2.4 లక్షల వార్షిక వేతనం చెల్లిస్తారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ ఎం.అనంతరాముడు, వైస్ ఛైర్మన్ ఎం. రమేష్ నాయుడు, ప్రిన్సిపల్ కుటాల శ్రీనివాసులు, ప్రాంగణ నియామకాలు, నైపుణ్యాభివృద్ధి సంచాలకులు డా ఎం.సురేంద్రనాయుడు, అధ్యాపకులు అభినందించారు.

ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి-శింగనమల

స్థానిక భవిత కేంద్రం, ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో ఎంఇఒలు నరసింహరాజు, శివప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం జావేద్ అహమ్మద్, భవిత కేంద్రం టీచర్లు భాగ్యలక్ష్మి, లోకేష్, రాజేష్, యశోద, ప్రమీల, పిల్లలు పాల్గొన్నారు.

పుట్లూరు : స్థానిక భవిత సెంటర్‌లో వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. పిల్లల చేత కేక్ కట్ చేయించి అందరికీ పంచి పెట్టారు. అలాగే పిల్లలు, వారి తల్లిదండ్రులకు భోజ నం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మహబూబ్‌బాషా, ఎంఇఒలు శ్రీదేవి, ప్రేమ కుమార్, కెజిబివి ఎస్ఒ మాధవి, ఐఈఆర్‌పిలు సుదర్శన్‌రెడ్డి, చాముండేశ్వరి, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

యాడికి : స్థానిక నెంబర్-4 ప్రాథమిక పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంఇఒ కాశప్ప, హైస్కూల్ హెచ్ఎం సీతారామాంజనేయులు హాజరై మాట్లాడారు. వికలాంగుల పిల్లల పేర్లను తప్పకుండా భవిత సెంటర్‌లో నమోదు చేయాలన్నారు. పిల్లల చేత కేక్ కట్ చేయించి అందరికీ పంచిపెట్టారు. వివిధ ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమములో వికళలాంగుల ఉపాధ్యాయులు రంగస్వామిరెడ్డి, ఇంతియాజ్, నాగలక్ష్మి, చంద్రశేఖర్, రవీంద్ర, శైలజకుమారి, వరలక్ష్మి, పద్మావతి పాల్గొన్నారు.

ప్రపంచ వికలాంగుల దినోత్సవంలో పాల్గొన్న అధికారులు

రాప్తాడు : స్థానిక ఎంపిపి పాఠశాలలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పిల్లలకు క్రమశిక్షణ, చదువు ప్రాధాన్యత, బంగారు భవిష్యత్తు కోసం మెలకువలను తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆంజనేయులు, సర్పంచి తిరుపాలు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను స్థానిక జడ్పీ హైస్కూల్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈవో నవీద, లింగా నాయక్ మాట్లాడుతూ వైకల్యం శరీరానికి మాత్రమే అని మనసుకు కాదన్నారు. వికలాంగులు ఎందులోనూ తీసిపోకుండా అన్నింటిలోనూ రాణించాలని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బాలముద్దయ్య, ఉపాధ్యాయులు పవన్, ఐఈడీ ఎస్ఎస్ శారద, ఐఈఆర్పీలు లక్ష్మీనారాయణ, రేవతి పాల్గొన్నారు.

JAN SHIKSHAN SANSTHAN, ANANTAPUR, AP
#12/125, Central excise colony, Sainagar, Anantapur, AP -515001

REQUIRED DIRECTOR

We are a leading voluntary agency namely SEVAMANDIR, Located at HINDUPUR. We have an excellent track record of performance in the field of skill development. We are running the Jan Shikshan Sansthan (JSS) for the last 24 years and providing skill Development trainings in non-formal mode to the neo-literates, non-literates, school dropouts up to 12th standard, graduates and other under privileged youths in rural areas and urban slums.

We are looking for a dynamic person to head JSS as a Director. The Director would be the Member-secretary of the Board of Management (BOM) and would be in charge of providing the organization with leadership, direction and drive. He/ she would also be fully in-charge of all day-to-day affairs. The Director is expected to have proven capabilities of motivating and leading a team of professionals. He/she should have good management skills and be a team –builder. He/she should have fluency in spoken and written knowledge of state/local language.

Qualification and Experience:
Essential:
1. Post graduate from a recognized university/institution or equivalent 2. Seven years' experience in a supervisory capacity 3. Working knowledge of the local language both written and spoken
Desirable:
1. Vocational Degree/Diploma 2. Experience in Administration or Management/Accounts 3. Experience in leading a team 4. Experience in heading an organization 5. Experience in guiding/conducting of research or education
Age: Maximum 55 years as on the last date of application
Terms and Conditions:
- The position shall be filled purely on contractual basis for a period of ordinarily not exceeding five years out of which the first year of the first term will be the probation period.
- The BOM may consider renewal of the contract /extension of the contract period of Director for a further period of five years on the basis of performance on expiry of each five-year tenure or termination of the scheme whichever is earlier.
- Age of superannuation of the Director should be 60 years
- The selected candidate will be paid suitable size of remuneration considering his qualifications and experience by the Board of Management of the Jan Shikshan Sansthan.

Interested persons may send their application to: The Chairperson, Jan Shiksan Sansthan, #12/125, Central excise colony, Sainagar, Anantpaur , AP -515001.
- The last date of receipt of application is one month after the date of appearance of the advertisement in the newspaper.
- Eligible candidate will be shortlisted and called for interview by the board of management.
- In case, person already employed, would be required to send applications though proper channel. They would be required to furnish "No objection certificate" from their employer at the time of interview.

Sd/-
Chairman
Jan Shikshan Sansthan,
Anantapur, AP